ప్రజాశక్తి

సోమవారం 20 మార్చి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

# కిడ్నీ డయాలసిస్ కేంద్రానికి రూ.50 కోట్లు

**• హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.26 కోట్లు • తిరువూరు సభలో సిఎం వైఎస్ జగన్ హామీ**

**ప్రజాశక్తి-తిరువూరు**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తిరువూరుకు పలు వరాలు ప్రకటించారు. జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల కోసం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఆదివారం నాడు నిర్వహించిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. రూ. 698.68 కోట్ల నిధులను 8,83,723 మంది తల్లుల ఖాతాల్లోకి నిధులను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశారు. తిరువూరు వచ్చిన సిఎంతో తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి తన నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ప్రస్తావించారు. దీనికి స్పందించిన సిఎం వైఎస్ జగన్ సభలో మాట్లాడారు. ఎమ్మెల్యే కోరిన మేరకు గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.26 కోట్లు మంజూరు చేస్తున్నానని ప్రకటించారు. ఎ.కొండూరులో కిడ్నీ బాధితులను ఆదుకోవాటానికి ఇప్పటికే ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు. అయినా శాశ్వతంగా ఈ సమస్య పరిష్కారం కోసం కృష్ణా జలాల సరఫరాకు, డయాడ్రెయినలసిస్ కేంద్రం ఏర్పాటుకు రూ.50కోట్లు, తిరువూరు పట్టణంలో డ్రెయినేజీ అభివృద్ధికి రూ.ఐదు కోట్లు మంజూరు చేస్తున్నానని ప్రకటించారు. దాదాపుగా తిరువూరు నియోజకవర్గంలో 8 వేలకుపైచిలుకు ఇంటి స్థలాలు ఇచ్చామన్నారు. మంజూరైన నాలుగు వేల ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారన్నారు. సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకునేవారికి. మరో 6వేల ఇళ్లు కావాలన్నారని అడిగారని, వీటిని కూడా మంజూరు చేస్తున్నానని ముఖ్య మంత్రి ప్రకటించారు. మొత్తం 10 వేల ఇళ్ల నిర్మాణానికి సుమారు రూ.250 కోట్లవుంటుందని చెప్పారు. ఆర్ అండ్ జి రహదారుల అభివృద్ధికి రూ.20 కోట్లు, పంచాయతీ రాజ్ రోడ్ల అభివృద్ధికి రూ.10 కోట్లు అడిగారన్నారు. వీటిని కూడా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. పాలిటెక్నిక్ కాలేజీ అడిగారని, ప్రభుత్వం 175 నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీ, డ్రాపౌట్స్ కోసం ప్లంబర్లు, ఏసీ మెకానిక్స్ వంటి స్కిల్ ఎన్‌హేన్స్‌మెంట్ కోర్సులు) ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో స్కిల్ సెంటర్ తిరువూరు కూడా వస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నాణ్యమైన చదువులతో భావితరాల భవితకు బంగారు బాటలు వేసి.. ఆయా కుటుంబాలు సుస్థిర ప్రగతి దిశగా పయనించేలా చేయడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ధ్యేయమన్నారు. పేదరికం, ఆర్థిక సమస్యలతో ఏ పేద విద్యార్థి చదువుకు దూరం కాకూడదు అన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ లక్ష్యమని వివరించారు. అందుకే మన బడి-నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల స్థితి గతులను సమూలంగా మార్చేస్తున్నామన్నారు.

# సిఎం పర్యటనలో ముందస్తు అరెస్టులు

**ప్రజాశక్తి - తిరువూరు, మైలవరం, ఎ.కొండూరు**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. ఎ.కొండూరు మండలంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, ఎపి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.గోపిరాజు, గిరిజన సంఘం నాయకులు, గొల్లమందల తండా సర్పంచ్ డి.రాముడు, రైతు నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, పానెం ఆనందరావు, మైలవరంలో సిపిఎం నాయకుడు, న్యాయవాది రావూరి రమేష్, రైతుసంఘం నాయకుడు వజ్రాల వెంకటరెడ్డి, తిరువూరు పట్టణంలో సిపిఎం నాయకులు పంతంగి శ్రీనివాసరావు, ఎం.ప్రభాకరరావు, ఎస్వీ.భద్రంలను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. సిపిఎం నాయకులను గృహ నిర్బంధంలో ఉంచటాన్ని స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మేకల నాగేంద్రప్రసాద్ తీవ్రంగా ఖండించారు. నోటీసులు ఇవ్వకుండానే శనివారం అర్ధరాత్రి నుంచే నాయకుల ఇళ్ల ఎదుట గస్తీ నిర్వహించారని పేర్కొన్నారు. ఎ.కొండూరు మండలంలో కిడ్నీ బాధితులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డయాలసిస్ కేంద్రం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. కానీ కిడ్నీ రోగులకు కావాల్సింది వైద్యంతో కూడిన ఆసుపత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు..ఇదెప్పటి నుండో కిడ్నీ రోగులు అడుగుతున్నారని, ఈ విషయాన్ని సిఎం దృష్టికి తిరువూరు ఎమ్మెల్యే తీసుకెళ్లలేదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు ఎం.ప్రభాకరరావు, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, కె.వి. రత్నం తదితరులు పాల్గొన్నారు.

**ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్బంధమా?**

ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం నాయకులను శనివారం అర్ధరాత్రి నుండి పోలీసులు గృహ నిర్బంధం చేశారు. సీపీఎం నాయకులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే శనివారం అర్ధరాత్రి నుండి నాయకుల ఇళ్ల ఎదుట పోలీసులు గస్తీ నిర్వహించారు. ఎ.కొండూరు (మిగతా 6లో)

ఎ.కొండూరు స్టేషన్ ముందు బైఠాయించిన రైతులు



పవర్ మెక్ యాజమాన్యం ఇచ్చిన హామీ పత్రాలను చూపుతున్న నాయకులు

ఎన్‌టిటిపిఎస్‌లో లిఫ్టు ప్రమాద కార్మిక కుటుంబాలకు

# రూ.15 లక్షలు నష్టపరిహారం

## యాజమాన్యంతో సిఐటియు నేతల చర్చలు సఫలం

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌లో శనివారం జరిగిన ప్రమాదంలో మరణించిన ఇద్దరు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు, ఇతర ఖర్చులు భరిస్తామని పవర్ మెక్ యాజమాన్యం రాత పూర్వకంగా అంగీకరించిందని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ అన్నారు. శని, ఆదివారాల్లో ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌లో జరిగిన చర్చల సందర్భంగా కంపెనీ డిజీఎం వైవిఎస్ ప్రతాప్ చనిపోయిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.15లక్షలు చెల్లిస్తామని తెలిపారు. కార్మికుల మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించేందుకు, అంత్యక్రియలు తదితర ఖర్చులు భరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ విటిపిఎస్‌లో వరుస ప్రమాదాల్లో కార్మికులు చనిపోతున్నారని రక్షణ చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. వివిధ కాంట్రాక్టుల్లో పని చేస్తున్న కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐలు అమలు చేయడంలేదన్నారు. ప్రమాద ఘటనపై విచారణ (మిగతా 6లో)

# అకాల వర్షం...పంటలకు నష్టం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు, అవనిగడ్డ, ఉయ్యూరు**

కృష్ణాజిల్లా, ఎన్‌టిఆర్ విజయవాడ జిల్లాలో శని, ఆదివారాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలంలో గుడ్లవల్లేరు-ముదినేపల్లి వెళ్లే రహదారిలో కూరాడ వద్ద భారీ వృక్షం రహదారిపై కూలిపోవడంతో రాకపోకలు నిలచిపోయాయి. రెవెన్యూ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి చెట్లను తొలగించే ఏర్పాటుచేశారు. గుడ్లవల్లేరు జేమ్స్ పేటలోని వర్రే విజయ్‌రావు ఇంటిపైన సిమెంట్ రేకులు గాలికి లేచిపడిపోయాయి. డోకిపర్రులో జే.రాజు నివాస గృహంపై తాడి చెట్టు పడి ధ్వంసమైంది. ఎంపీపీ కొడాలి సురేష్ మండలంలో ధ్వంసం కాబడిన నివాస గహాలను పరిశీలించారు. గ్రామాల్లోని వీఆర్వోలు ఆ గ్రామాల్లో పాక్షికంగా, పూర్తిగా ధ్వంసమైన గృహాలను నమోదు చేశారు. పలు గ్రామాల్లో శనివారం రాత్రి నుండి విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ ఎఇఇ కె.సుబ్బారెడ్డి తన సిబ్బందితో వెళ్లి విద్యుత్ పునరుద్ధరించారు. పంట పొలాల్లో మినుప కాడ వర్షం కారణంగా నీట మునిగి

కంచికచర్లలో తడిసిన మిరపను చూపుతున్న రైతులు

మినుములు ఉబ్బిపోయాయి. ఎన్టీఆర్ జిల్లాలో కంచికచర్ల, నందిగామ,చందర్లపాడు, వీరులపాడు మండలాల పరిధిలోని కళ్లాల్లో ఉన్న మిర్చి వర్షానికి తడిచిపోయాయి. దివిసీమలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రబీలో సాగుచేసిన మినుము, పెసర, ఉధ్యానవన పంటలైన టమాట, బీర, సొర, దోస లాంటి తీగపాదు పంటలు కూడా పూర్తిగా దెబ్బ తిన్నాయి. అదే విధంగా ఈదురుగాలులకు మొక్కజొన్న పంట కూడా నేలకొరిగింది. దీంతో రబీ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత మూడు రోజుల నుండి 8.5 సెంటీమీటర్ల వర్షపాతం అవనిగడ్డ ప్రాంతంలో నమోదు కాగా దీనితో అపరాల పంటలు మునిగిపోవడంతో పాటు కొంత పంట పనుల మీద ఉండి పూర్తిగా తడిసిపోయింది. రైతులు తీవ్ర కలత చెందుతున్నారు ఖరీఫ్‌లో మాండూస్ తుఫాన్ కారణంగా డిసెంబర్లో కురిసిన భారీ వర్షాలకు వరి పంట ముంపునకు గురైంది. కనీసం రబీలో సాగులో అపరాల పంటలైన గట్టెక్కిస్తాయని ఆశతో ఉన్న రైతుకు ఈ వర్షాలు తీవ్రంగా దెబ్బతీయటంతో పాటు వారి ఆశలను అడియాసలు చేశాయి. (మిగతా 6లో)

# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమిద్దాం : ఐద్వా

ఇబ్రహీంపట్నంలో...

భవానీపురంలో...

జగ్గయ్యపేటలో...

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** కొండపల్లి శాంతి నగర్ ఇందిరమ్మ కాలనీలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, స్వాతంత్ర్య సమర యోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఐద్వా నాయకులు పుష్పములు సమర్పించి నివాళులర్పించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమించాలని ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.బేబీ సరోజిని, ఎల్.పార్వతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం, భూమి, భుక్తి కోసం దొరతనాన్ని సవాల్ చేస్తూ తుపాకీ చేతపట్టిన తొలి మహిళ స్వరాజ్యం అన్నారు. ఆమె మాటే తుపాకీ తూటా అని చెప్పారు. దోపిడీ లేని రాజ్యం రావాలని ఆమె పోరాడారని గుర్తు చేశారు. వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో గిరిజనులను ఆమె మేల్కొలపారని చెప్పారు. జానపద బాణీల్లో పాటలు రచించి స్వయంగా పాడి గ్రామాల్లో ప్రజలను ఆకట్టుకునే వారని తెలిపారు. నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు సీపీఎం ఎమ్మెల్యేగా పనిచేశారని చెప్పారు. స్వరాజ్యం ఆశయ సాధనకు మహిళలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా మండల కమిటీ సభ్యులు ఎస్.వెంకట రమణ, సిహెచ్.స్వరూప రాణి, స్థానిక మహిళలు వి.హైమావతి, కళ్యాణి, రత్నం, సంషేద్ బేగం, పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మల్లు స్వరాజ్యం పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఐద్వా

**ప్రజాశక్తి - భవానీపురం :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వారాజ్యం పోరాట పటిమను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కుండనాల శేషుమణి, గాదె ఆదిలక్ష్మి కోరారు. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ ఆదివారం పశ్చిమ నియోజకవర్గం గట్టు వెనుక ప్రాంతమైన ఏకలవ్య నగర్‌లో ఐద్వా పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు కుండనాల శేషుమణి, గాదె ఆదిలక్ష్మి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం 12 ఏళ్ళ వయసులోనే ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. భూస్వామ్య కుటుంబం నుండి వచ్చిన ఆమె పేదవాళ్ల శ్రమ దోపిడీని చూసి పోరాటాల్లోకి వచ్చారని చెప్పారు. పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూడలేక ప్రజాతంత్ర ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. ఆమె ప్రజా ఉద్యమాల్లో పాల్గొని, రెండుసార్లు ఎమ్మెల్యేగా నల్గొండ నుండి గెలిచారని తెలిపారు. ఆమె తెలంగాణ పోరాటంలో మహిళ నాయకురాలుగా పేరు గడించారని కొనియాడారు. తుపాకీ పట్టి ప్రజాస్వామ్యం చేస్తూ ఒడిశాలో నైజాం సర్కార్ల సైన్యాన్ని ఎదిరించి పోరాడారని, అప్పుడు ఆమెను పట్టించిన వారికి నైజాం సర్కారు రూ. 10 వేలు బహుమతి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆమె బాటను అనుసరిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ ఐద్వా కార్యదర్శి మాధవి. వివి లక్ష్మి. స్వప్న. స్థానిక ప్రజలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - జగ్గయ్యపేటరూరల్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మొదటి వర్ధంతిని మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మల్లు స్వరాజ్యం చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ, కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ భుక్తి కోసం, ముక్తి కోసం పోరాడిన వీరనారి, తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. ఆమె భౌతికంగా మనల్ని వీడి నేటికి సంవత్సరం అవుతున్న ఆమె చేసిన ఉద్యమాలు, త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక బాధ్యతలు నిర్వహించి, వందలాది పల్లెల విముక్తి పోరాటంలో ఆమె అగ్రభాగాన నిలిచిందని తెలిపారు. నైజాం సర్కార్ ను గడగడలాడించిన వీర వనితని, తన ఆటపాటలతో పోరాటాలతో ప్రజలను నిత్యం చైతన్య పరిచిన పోరాట యోధురాలని, ఆఖరి శ్వాస వరకు ఆ పోరాటస్ఫూర్తిని కొనసాగించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకి చేతబట్టి పోరాడిన తొలి మహిళ మల్లు స్వరాజ్యం అన్నారు. ఆమె పూర్తిగా ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్ధిమించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సిపిఎం పార్టీ నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, ఫేక్ మీరా సాహెబ్, కాకనబోయిన సుబ్బారావు, పుట్టం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

### మధురానగర్‌లో ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి

**ప్రజాశక్తి-విజయవాడ :** తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఘనంగా జరిగింది. మధురానగర్‌లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ముందుగా ఆమె చిత్రపటానికి ఐద్వా నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐద్వా నాయకులు విజయా మాట్లాడుతూ.. .తెలంగాణా పోరాట యోధురాలు, ఐద్వా జాతీయ సాయకులు మల్లుస్వరాజ్యం భూమికోసం, భుక్తికోసం, పేద ప్రజల విముక్తి కోసం చిన్నతనం నుంచే పోరాడే వారని అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఈనాడు సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు వంటి వాటి నివారణ కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు షకీల, నాయకులు కృష్ణ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.


విజయవాడలో...

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## విద్యాభివృద్ధికి అరకొర నిధులు కేటాయించడం తగదు : ఎస్ఎఫ్ఐ

**ప్రజాశక్తి-నందిగామ :** రాష్ట్ర బడ్జెట్ విద్యా అభివద్ధికి తోడ్పడటం లేదని ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపినాయక్ విమర్శించారు.ఆదివారం నందిగామ సుందరయ్య భవన్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ 2023-24 సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి బడ్జెట్‌లో అరకొరగా నిధులు కేటాయించినట్లు స్పష్టమవుతోందన్నారు. అధిక సంఖ్యలో చూపిస్తున్న గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది కేటాయింపులు 0.2 శాతం తగ్గాయన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం కేటాయించాలని కోరారు. కానీ రాష్ట్ర బడ్జెట్ 10.6 శాతానికి మించలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం నేడు అమ్మఒడికి 6500 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. యూనివర్సిటీలకు కేటాయించిన నిధులు వాటి అభివద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. సాంకేతిక విద్యలో ఎప్పటిలాగానే కొత్త కాలేజీలకు గానీ, ఉన్న భవనాల అభివద్ధికి గానీ బడ్జెట్ లో కేటాయింపులు లేవు అన్నారు. ప్రభుత్వ హాస్టళ్ల భవనాల కింద అభివద్ధి చేస్తామన్న ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హసేన్,కోటేశ్వరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ-అనాసాగరం మైత్రి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు వారిచే కీర్తిశేషులు పెరిసెట్టి కోటేశ్వరరావు కీర్తిశేషులు మణి కుమారి జ్ఞాపకార్థం, జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో 350 మంది పాల్గొనగా 250 మందికి ఆపరేషన్స్ అవసరమని గుర్తించారు. ఇందులో భాగంగా ఈరోజు 33 మందిని శంకర కంటి ఆసుపత్రికి ఆదివారం తరలించారు. మిగతా వారిని 22వ తారీకు 23వ తారీకు తీసుకువెళ్లి ఆపరేషన్ చేస్తామని తెలిపారు. గుండాల బాలాజీ మైత్రి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , చిట్టెం వెంకట్ నారాయణ స్నేహితుల సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అన్నపూర్ణ సేవా సమితి సమావేశం

**ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం అన్నపూర్ణ సేవా సమితి ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జమా - ఖర్చుల వివరాలు మరియు రాబోవు రోజుల్లో సమితి నిర్వహణ గురించి పలు అంశములు చర్చించారు. ఈ సమావేశంలో అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షులు పారేపల్లి సాయిబాబు,ముఖ్య సభ్యులు సముద్రాల మధుబాబు,పారా పూర్ణ, నకరికంటి నరేష్,నల్లమల్లి మురళి,దేవత శివరామకష్ణ, బుల్లెబ్బాయి,ఉడతా శ్రీను, జెమిలి మల్లేష్,నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## మందా జార్జికి ఘన నివాళి

**ప్రజాశక్తి-నందిగామ :** రైతు కూలీ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మందా జార్జి 7వ వర్ధంతి ఆదివారం రైతు కూలీ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. మంద జార్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు , జిల్లా ఉపాధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట్యా నాయక్ , నందిగామ నాయకులు కొమ్మినేని కొండ ,స్త్రీ విముక్తి సంఘటన నాయకులు యం. కామేశ్వరి, ఏ .నాగమల్లేశ్వరి ,ఆర్. రాజి పాల్గొన్నారు.

## గృహసారథులు సైన్యంలా పనిచేయాలి : ఉదయభాను

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఉదయభాను

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** జగనన్న సంక్షేమ రాజ్యంలో గృహసారథులు అత్యంత కీలకమైన విధులు నిర్వహిస్తూ ఒక సైన్యంల పనిచేయాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని కోదాడ రోడ్డులో గల మార్కెట్ యార్డు ఆవరణలో ఆదివారం సాయంత్రం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా పట్టణ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గహ సారుధులతో రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, ఆయన తనయులు, యువనాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పాలనలో అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత గహసారుధుల పైనే ఉందని అన్నారు.. అదేవిధంగా గత టిడిపి ప్రభుత్వం చేసిన మోసాలు, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్ (బాజీ) పాల్గొన్నారు.

## ఎన్నికలను అపహాస్యం చేస్తున్న వైసిపి

**ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సింగ్‌నగర్‌లోని షాదీఖానాలో తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాథ్(చిన్ని) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల తంతును జగన్ అపహాస్యం చేస్తున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు కేవీకే శాస్త్ర వేత్తల సూచనలు

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** వాతావరణంలో మార్పులు అకాల వర్షాల దష్ట్యా రైతులు తమ పంటలను జాగ్రత్తగా కాపాడుకోవాలని గరికపాడు డా. కె. ల్. రావు కషి విజ్ఞాన కేంద్రము (కేవీకే) శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుతం అకాల వర్షాలకు మిర్చి రైతులు తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కేవీకే ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య తెలియజేశారు. ప్రస్తుతం మిరప పంట కోత మరియు కల్లాలలో ఎండుతున్న దశలో ఉందని,. కల్లాలలో ఉన్న కాయలు తడవకుండా టార్పాలిన్ పట్టాలతో కప్పి జాగ్రత్త చేసుకోవాలన్నారు. అధిక తేమ వల్ల పంట మీద ఉన్న కాయలకు కాయకుళ్ళు రావడానికి అవకాశం ఉంది కాబట్టి ముందు జాగ్రత్తగా మాంకోజెబ్ (లీటరుకి 2.5గ్రా.) లేదా క్లోరోథలోనిల్ (లీటరుకి 2 గ్రా.) లేదా థయోఫినైట్ మిథైల్ (లీటరుకి 2) పిచికారి చేయాలన్నారు.. తెగులు ఉధతి నివారించడానికి డైఫిన్ కొనజోల్ 0.5మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. పిచికారి చేసిన తరువాత కాబ్రియోటాప్ లీటరుకి 3గ్రా. లేదా అజాక్సీస్ట్రోబాన్ 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. సూక్ష్మ పోషక మిశ్రమము (ఎగ్రోమిన్మాక్స్) లీటరు నీటికి 2.5గ్రా. చొప్పున మరియు స్థూల పోషక మిశ్రమము (13-0-45) లీటరు నీటికి 5గ్రా. చొప్పున పంటపై పిచికారి చేయాలన్నారు. అలాగే వర్షాలు ఆగిన తరువాత కాయకుళ్ళు ఆశించిన కాయలను వేరుచేసి ఎండబెట్టుకోవాలని తెలిపారు.

# ధాన్యం రైతులను ఆదుకోవాలి : కుమార్‌రాజా

'ఇదేం ఖర్మ'లో పాల్గొన్న వర్ల కుమార్‌రాజా, తదితరులు

**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** రైతుల ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆదివారం మండలంలోని కుమ్మమూరు గ్రామంలో కష్ణా జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు రామినేని కుటుంబయ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం అధ్యక్షతన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ల కుమార్ రాజా పాల్గొని మాట్లాడారు. ఈ ప్రభుత్వం వరి ధాన్యం కొనే విషయంలో రైతులను నిలువునా ముంచుతున్నారన్నారు. మరొకపక్క లంక గ్రామాల్లో అకాల వర్షాలకు అరటి, మిర్చి,పసుపు, కంది,మొక్కజొన్న తదితర వాణిజ్య పంటలకు తీవ్రంగా నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే పంట నష్టం జరిగిన రైతులను గుర్తించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న పామర్రు శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్ రైతాంగ సమస్యలను గాలికి వదిలేయడం తగదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు, ఎరువులు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెంచి రైతుల వెన్ను విరిచారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మీర్జా మాజేద్ రజా, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మట్టా అమత బాబు, చాలసాని కాశీ, గ్రామ పార్టీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర రావు, వీరంకి వరహాల్ రావు, నెక్కలపూడి మురళి, నర్ర అప్పారావు, గూడపాటి గిరిబాబు, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు వీరంకి పరుశురాం మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి విజయోత్సవాలు

**ప్రజాశక్తి-పెదపారుపూడి :** టిడిపి పార్టీ విజయం పరంపర మొదలైందని ఆపటం ఎవరి తరం కాదని ఎమ్మెల్సీ ఎన్నికలలో తేలిపోయిందని పెదపారుపూడి మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో ఆదివారం ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానాలను మూడు టిడిపి పార్టీ కైవసం చేసుకోవడంతో విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బోస్ బొమ్మ సెంటర్ గుడివాడ విజయవాడ రహదారి దగ్గర టిడిపి నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ చౌదరి మాట్లాడుతూ పట్టభద్రులు వైసిపి పార్టీకి సరైన బుద్ధి చెప్పారని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో నగదు ఖర్చుపెడితే చాలదని యువతకు నిరుద్యోగులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉంటారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి మసిముక్కు రాంబాబు, గొరిపర్తి రవికుమార్, కూచిపూడి నాగ ఆదిత్య, కూచిపూడి సుబ్బయ్య, కలపాల కిషోర్, గోగం రామారావు, వెంకటనారాయణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ముందస్తు అరెస్ట్‌లు

**ప్రజాశక్తి-గుడివాడ :** జీవో నెంబర్ 1 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 20వ తేదిన తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల అప్పులు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఆహార ధాన్యాల రేట్ల ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటి రద్దు చేసేంతవరకు పోరాడతామన్నారు ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, సిపిఐ అనుబంధం ఉద్యోగ రంగ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ పాల్గొన్నారు.జీవో నెంబర్ 1 రద్దు చేయాలని కోరుతూ సిపిఐ అధ్వర్యంలో 20వ తేది నిర్వహించే చలో అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు ఆదివారం రాత్రి గూడపాటి ప్రకాష్‌బాబును 2టౌన్ ఎఎస్ఐ ప్రకాష్, సిబ్బంది అరెస్టు చేశారు. గన్నవరంలో కళ్లం వెంకటేశ్వరరావు, పెనమలూరు నియోజకవర్గంలో తాడిగడపలోని సిఐటియు నాయకుల ఇళ్లకు వెళ్లి పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.

# బాలుడికి వినికిడి యంత్రాల అందజేత

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్, దాతల సహకారంతో పట్టణంలోని టెంపుల్ కాలనీ ఏరియాకు చెందిన చండిక రిష్ పవన్ అనే 11 సంవత్సరాల (బధిర) బాలుడికి 40వేల రూపాయల ఖర్చుతో వినికిడి యంత్రాలుఆదివారం అందించారు. పట్టణంలో టెంపుల్ కాలనీకి చెందిన చండిక శ్రీనివాసరావు రమ్య దంపతుల కుమారుడు రిష్ పవన్ వయస్సు పెరుగుతున్నా మాట్లాడకపోవడంతో ఆందోళన చెంది పలు వైద్యశాలల చుట్టూ తిరిగి పరీక్షలు చేసి 100 శాతం మేరకు పుట్టు (బధిర) మూగ, చెవుడుగా వైద్యులు నిర్ధారించారు. చెవికి వినికిడి ఉపకరణాన్ని అమర్చితే చిన్నారికి వినికిడిజ్ఞానం రావడంతో పాటు మాటలు వస్తాయని తెలిపారు. అందుకోసం 40 వేల రూపాయల వరకు ఖర్చవుతాయని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ వారికి బాసటగా నిలబడింది. బాలుడికి బెల్ యూనియన్ ఆఫీస్‌లో దాతల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి రామకష్ణ , వడ్డీ చిరంజీవి, మైత్రీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాలు బాధ్యతగా వ్యవహరించాలి

మాట్లాడుతున్న దేవరపల్లి సురేష్ బాబు

**ప్రజాశక్తి-చల్లపల్లి :** ఉద్యోగ సంఘాలు ప్రభుత్వ భజన కాకుండా ఉద్యోగుల సమస్యల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జాయింట్ కౌన్సిల్ లో సభ్యత్వం గల కొన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు నిత్యం వాళ్ళ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రభుత్వం దగ్గర మెప్పు కోసం కేవలం భజనకే పరిమితమయ్యారన్నారు. ఉద్యోగుల సమస్యలను పక్కదారి పట్టించేలా వ్యవహరించడం సరికాదన్నారు. ఉద్యోగుల ఆకాంక్షలను,సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లకుండా,క్షేత్ర స్థాయిలో అంతా బాగుందంటూ ప్రభుత్వాన్ని సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ నాయకుల పట్ల ఉద్యోగులు నమ్మకాన్ని కోల్పోతున్నారన్నారు విమర్శించారు. సంఘ నాయకులు ప్రభుత్వానికి, ఉద్యోగస్తులకు వారధిగా ఉండి పరిష్కారానికి కషి చేయాలన్నారు.. భజన సంఘాల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టపద్రుల ఎన్నికలలో వచ్చిన వ్యతిరేక ఫలితాలను ప్రభుత్వం ఆషామాషీగా తీసుకోకూడదని సురేష్ బాబు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బూరా రాజశేఖర్, ఉమ్మడి కష్ణా జిల్లా అధ్యక్షులు మేడేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో 'స్పందన' : కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) :** కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

## పాఠశాలల్లో వారానికి మూడు రోజులపాటు రాగిజావ

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) :** ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా మరింత పౌష్టికాహారాన్ని అందించే క్రమంలో వారానికి 3 రోజులపాటు (మంగళవారం, గురువారం, శనివారం) విద్యార్థులకు "రాగిజావ" అందజేసేందుక ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా విద్యాశాఖాధికారి తాహెర సుల్తాన ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి ఈ నెల 21న ప్రారంభించిన అనంతరం జిల్లా కార్యక్రమాన్ని గహనిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ కె.బి.సి. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పెడనలో ప్రారంభిస్తారన్నారు. కావున, జిల్లాలోని అందరు ఉప విద్యా శాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, అన్ని పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు ముఖ్యమంత్రి ఈకార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత జిల్లాలోని అన్ని పాఠశాలలలోని విద్యార్థులకు రాగిజావ అందజేయాలని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

## రాయనగర్‌లో రోడ్ల అభివృద్ధి చర్యలు

**ప్రజాశక్తి-గన్నవరం :** పట్టణంలోని రాయ నగర్ ఏరియాలో రోడ్లకు మహర్దశ పెట్టింది. రూ.37 లక్షల నిధులతో తారు రోడ్ల నిర్మాణం చేపట్టారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఆ ఏరియాలో ఇంటింటికి వెళ్తున్న సమయంలో ప్రజలు రోడ్లు బాగోలేదని ఆయన దృష్టికి తెచ్చారు. గోతుల్లో పడి ప్రమాదాల భారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల్లో ఈ రోడ్లను అభివృద్ధి చేయని కారణంగా దెబ్బతిన్నాయని వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్ కూడా సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి గడపగడపకు మన ప్రభుత్వం నిధుల్లో రూ.37 లక్షలు నిధులు విడుదల చేయించారు. తారు రోడ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. జాతీయ రహదారి నుంచి స్టేట్ బ్యాంకు మీదుగా సాంబశివరావు ఇంటి వరకు, కాట్రగడ్డ అరుణ కుమారి ఇంటి రోడ్డు, పెద్ద వెంకటరత్నం ఇంటి రోడ్డు లను తారు రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నారు. కాంట్రాక్టర్ తుమ్మల చిన్నా ఆధునిక టెక్నాలజీ తో తారు రోడ్లను పటిష్టంగా నిర్మాణం చేయిస్తున్నారు. స్థానిక పెద్దలు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. రోడ్ల నిర్మాణం పూర్తయితే తమ ప్రయాణం కష్టాలు తీరతాయని స్థానికులు చెబుతున్నారు. రోడ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చి న ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి స్థానికులంతా ధన్యవాదాలు చెబుతున్నారు.

## సాయిబాబా మందిరం వార్షికోత్సవం వేడుకలు

**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ :** బాపులపాడు మండలం వీరవల్లి షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో భాగంగా బాబా వారికి ఆలయ అర్చకులు వెంకటరావు శ్రీనివాసరావు పంచామత అభిషేకం అష్టోత్తరం నిర్వహించారు. ఆలయ కమిటీ కోడేబోయిన బాబి, రవి, ఈశ్వర్ గుప్తా, నాగమణి, తవ్వ ఆదిలక్ష్మి, లంక పద్మశ్రీ, లంక బేబీ సరోజినీ, సాయి కృష్ణ, తుమ్మల భాను, ఆత్మూరి అరుణ శ్రీ తదితర భక్తులు పాల్గొన్నారు.

## కోడిపందేలపై పోలీసుల దాడి

**ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** బందరు మండలం బుద్ధాలపాలెం గ్రామంలో కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై ఆదివారం తాలూకా పోలీసులు దాడి చేసి నలుగురు పందెం రాయుళ్లతో పాటు పందెం కోడిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన పందెం రాయుళ్ళ నుండి రూ.6900 స్వాధీనం చేసుకున్నారు.బందర్ డీఎస్పీ మాసూం భాష ఆదేశాల మేరకు దాడి చేసిన వారిలో బందరు రూరల్ ఎస్ఐ సత్యనారాయణ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**ప్రజాశక్తి-కోడూరు :** లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కోడూరు లోని శ్రీ వెంకట రామకష్ణ థియేటర్ ప్రాంగణం నందు ఆదివారం ఉదయం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ మచిలీపట్నం వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరాన్ని కోడూరు మండలంలో అత్యధిక సార్లు రక్తదానం చేసిన వారిలో ఒకరైన అన్నం యోగానంద్ ప్రారంభించారు. మచిలీపట్నం బ్లడ్ బ్యాంక్ వైద్యులు టి.శ్రావణి పర్యవేక్షణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 74 మంది రక్తదానం చేశారని వారందరికీ లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థ తరపున సర్టిఫికెట్, మెమొంటోను అందించినట్లు లెజెండల్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ సాయి, సిబ్బంది, పూతబోయిన రామారావు, లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బడే నాని, బండే జయ కిషోర్, దామెర్ల పవన్, బాదర్ల శీను, చిట్టిప్రోలు ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి :విద్యాసాగర్

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని, వారికి సక్రమంగా జీతభత్యాలు అందేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ డిమాండ్ చేశారు. స్థానిక గాంధీ నగర్‌లోని ఎన్జీవో హోంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టర్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిఆర్సి అరియర్స్, డిఎ బకాయిలు, కొత్త డిఎల విడుదల, సిపిఎస్ విధానం రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు వంటి అంశాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్లో ఉన్నాయన్నారు.కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్ కు సంబంధించిన సర్వీస్ అంశాలు వారి కేడర్ అంశాలను రాష్ట్ర నాయకత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడానికి కషి చేస్తామని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్ మాట్లాడుతూ హెల్త్ కార్డుల పరిస్థితి గందరగోళంగా ఉందని, సక్రమంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బివి రమణ, శ్రీ సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# తక్షశిల అకాడమీలో సివిల్స్‌లో ఉచిత శిక్షణ

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** తక్షశిల ఐఎఎస్ అకాడమి ప్రతిభావంతులైన ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఐఎఎస్‌లో ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తక్షశిల ఐఎఎస్ అకాడమి డైరెక్టర్ బి.ఎస్.ఎన్.ప్రసాద్ తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద గల సంస్థ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ అందించే ఉచిత శిక్షణా తరగతుల బ్రోచర్‌ను ప్రముఖ విద్యావేత్త డాక్టర్ జయప్రకాష్ నారాయణ ఆవిష్కరించారని తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన వారికి, డిగ్రీ పూర్తయిన వారికి సివిల్స్‌లో శిక్షణ అందించనున్నట్లు తెలియచేశారు. తమ సంస్థ వైఎస్ఆర్ విద్యోన్నతి పథకం కింద విద్యార్థులను ఎంపికచేసి ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నామన్నారు. ప్రవేశ పరీక్షలో మొదటి పది ర్యాంకులు సాధించిన వారికి డిగ్రీ ప్లస్, ఐఎఎస్ మైదు సంవత్సరాల ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పరీక్షలో 80 శాతం మార్కులు వచ్చిన వారిని ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికచేస్తామన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి ఇంటర్ ప్లస్ ఐఎఎస్ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుకు అర్హులని తెలిపారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు చక్కని విద్యను అందించడంతో పాటు సివిల్స్‌లో నిష్ణాతులైన వారిగా తీర్చిదిద్దాలన్నదే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆసక్తి అర్హత కల విద్యార్థులు ఏప్రియల్ 5వ తేదీలోగా ధరఖాస్తులను అందచేయాలన్నారు. ఇతర వివరాలకు తక్షశిల ఐఎఎస్ అకాడమి వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** ఎపి రెవెన్యూ టైపిస్టు కంకంప్యూటర్ ఆపరేటర్ల సంఘం సమావేశం ఆదివారం నగరంలోని పూజిన కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ జెఎసి చైర్మన్ వి.ఎస్.దివాకర్, రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టైపిస్టు కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. ప్రదానంగా గతంలో ఏడు లేక ఎనిమిది నెలలకు ఒకసారి జీతం వచ్చేదని, కాని ఈప్రభుత్వం హయాంలో జీతాలు రెగ్యులర్‌గా వస్తున్నాయన్నారు. అలాగే సంఘ సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు.

## రంజాన్ నెలలో ఒంటిపూట బడులు నిర్వహించాలి

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ఈ నెల 23 వ తేదీ నుండి పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం అవుతున్నందున రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలకు, జూనియర్, డిగ్రీ, డైట్ కళాశాలలకు, ముస్లిం మైనారిటీ అన్ని విద్యా సంస్థలకు ఒంటిపూట పనిదినంగా నిర్వహించ కొనుటకు ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ , ఆంధ్ర ప్రదేశ్ (రూట, ఏపి) రాష్ట్ర అధ్యక్షులు ఇమామ్ బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ఫైరోజ్ అహమద్, ఆర్థిక కార్యదర్శి పి.ఎస్.జి. అసదుల్లా బాషా ఆదివారం సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు, టీచర్లు, సిబ్బంది అందరూ ఉపవాసాలు ఉంటారని, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు,మార్చి 23 నుండి ఏప్రిల్ 22 వరకు ప్రభుత్వ విద్యా సంస్థలు నిర్వహణకు ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయుటకు విద్యా శాఖ అధికారులకు ఆదేశాలను ఇవ్వాలని రూట రాష్ట్ర నాయకులు కోరారు.

# త్రిపురలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దాడులను ఖండించాలి

## సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

**ప్రజాశక్తి-విజయవాడ:** త్రిపురలో సిఐటియు, ఇతర ప్రజా సంఘాల కార్యకర్తలపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దాడులను వామపక్ష వాదులు, అభ్యుదయవాదులు, ప్రజాస్వామిక, లౌకిక భావాలు కలిగిన ప్రతిఒక్కరూ ఖండించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు కోరారు. త్రిపురలో ప్రతిపక్షాలపై ఫాసిస్టు దాడులను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా విజయవాడ లెనిన్ సెంటర్‌లో శనివారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ త్రిపురలో ఆయా పార్టీల ఎమ్మెల్యేలను, నేతలను కొనుగోలు చేసి బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ రాష్ట్రంలోని గిరిజనులు, గిరిజనేతరుల మధ్య చిచ్చుపెట్టిందని విమర్శించారు. ఈ నెల 2వ తేదీ ఎన్నికల ఫలితాలు వచ్చీ రాగానే ఆ రాష్ట్రంలో సిఐటియు, ఇతర వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలపై దాడులు చేస్తుందన్నారు. సిఐటియ కార్యాలయాలను దగ్ధం చేస్తుందన్నారు. ఉద్యోగ, కార్మికులను సైతం వారు పని చేసే కంపెనీలకు రానీయకుండా మూకుమ్మడి దాడులకు తెగబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దుశ్చర్యలను, దాడులను జిల్లా స్థాయి కలెక్టర్లు సైతం ఏమి చేయలేక మౌనంగా వ్యవహరిస్తున్నారన్నారు. పోలీసుల మద్దతుతో యధేచ్ఛగా ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. ఇటువంటి పాసిస్ట్ తరహా దాడులను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ గుండాల దాడులలో దెబ్బతిని నష్టపోయిన కార్మికులను ఆదుకోవడానికి ఆర్థికంగా సహాయం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ ఎం.వి సుధాకర్, కె దుర్గారావు, వై సుబ్బారావు, ఎం బాబురావు పాల్గొన్నారు.

## సోనీకి ఉగాది పురస్కారం

**ప్రజాశక్తి-కంచికచర్ల:** అమరావతి సాహితీమిత్రులు గుంటూరు ఆధ్వర్యంలో, రాష్ట్ర స్థాయిలో జరిగిన ఉగాది కవితా పురస్కారం కంచికచర్ల పట్టణం కు చెందిన ప్రముఖ కవి, రచయిత తంగిరాల సోనికి దక్కింది. ఈ నెల 19వ తేదీన ఆదివారం గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి కవిసమ్మేళనంలో ఉగాది కవితా పురస్కారం,సన్మానం లభించింది. ఈ పురస్కారం కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు పాపినేని శివశంకర్ అందజేశారు, నిర్వాహక సభ్యులు ప్రముఖ సాహిత్య విమర్శకుల డా.రావి రంగారావు, కవులు శిఖాఆకాష్, సరికొండ నరసింహరాజ్, గోలి మధు, జమదగ్ని పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు

**ప్రజాశక్తి-వీరులపాడు:** మండల కేంద్రమైన వీరు లపాడు లో నందిగామ ఐకాన్ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వీరులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 200 మంది పైగా పరీక్షలు చేయటం జరిగింది. వారిలో 30మందికి శుక్లాలు ఉన్నాయని డాక్టర్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ కేర్ హాస్పటల్ డాక్టర్ నవ్య, కె.రవిరాజ్, పి.గురవయ్య, గ్రామ మాజీ సర్పంచ్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన అరిగేలా రమేష్, పవన్ శ్రీనివాస్ రూ. 50,116, ఖమ్మం పట్టణానికి చెందిన సింగంశేటి రాజ్‌కుమార్, భావన దంపతులు రూ.10,116 విరాళంగా అధికారులకు అందజేశారు. అనంతరం దాతలకు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## చలసాని వెంకటరత్నం వర్ధంతి

**ప్రజాశక్తి-సింగ్‌నగర్:** చలసాని వెంకటరత్నం 51వ వర్ధంతి సందర్భంగా 60, 61, 62 డివిజన్ల సిపిఐ ఆధ్వర్యంలో వాంబే కాలనీ హైస్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడు, స్కేలు, స్వీట్స్ ఆదివారం పంచిపెట్టారు. ముందుగా 61వ డివిజన్ కార్యదర్శి కె.రామరాజు అధ్యక్షతన నగర సిపిఐ కార్యదర్శి జి.కోటేశ్వరావు చలసాని వెంకటరత్నం రిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కార్మిక సభ్యులు శివకుమార్, డివిజన్ జాయింట్ సెక్రెటరీ సింహాచలం, రైల్వే ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్, ఆదినారాయణ పాల్గొన్నారు.

## గ్లకోమాపై అవగాహనా నడక

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ:** ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో గ్లకోమా అవగాహనా నడక నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తాడిగడప మునిసిపల్ కమీషనర్ ప్రకాశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి జాగ్రత్తలపై అవగాహన ఉండాలన్నారు. తాడిగడపలోని ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో కంటి జాగ్రత్తలపై అవగాహనా ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ అనసూవ గంగూలీ మాట్లాడుతూ గ్లకోమా కంటి సమస్యకు ప్రతి ఏటా ఏడు మిలియన్ల మంది గురవుతున్నారన్నారు. ఇందులో మహిళలు ఎక్కువ మంది ఉంటున్నారన్నారు. ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే కంటికి సంబంధించి ఎటువంటి దుష్ఫలితాలు ఉండవన్నారు.

## బ్లడ్ గ్రూపు నిర్ధారణ శిబిరం

**ప్రజాశక్తి-సింగ్‌నగర్:** డివైఎఫ్ఐ విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ఉచిత బ్లడ్ గ్రూప్ నిర్ధారణ శిబిరం ఆదివారం ఏర్పాటు చేశారు. 90 మంది యువకులు తమ బ్లడ్ గ్రూపు నిర్ధారించుకున్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు యు, శివ లింగేశ్వరరావు, షేక్ నిజాముద్దీన్ మాట్లాడుతూ భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భగత్‌సింగ్ తరతరాల యువతరానికి ఆదర్శమన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం స్వతంత్ర ఉద్యమాల స్ఫూర్తిని చిన్నభిన్నం చేస్తుందన్నారు. రక్త నిర్ధారణ చేయించుకున్న యువకులు రానున్న కాలంలో రక్తం అవసరమైన రోగులకు సకాలంలో స్పందించి రక్తదానం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రవి, ఎస్.కె రసూల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఇ టెక్నో స్కూల్ వార్షికోత్సవం

**ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపం నందు నారాయణ ఇ టెక్నో స్కూల్ 13వ వార్షికోత్సవాలు శనివారం రాత్రి నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన జానపదం, క్లాసికల్ మరియు మాస్, నత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కాంతారా సినిమా స్కిట్టును కను విందు చేశారు. ఎజిమ్ హరిష్, రీజనల్ ఇంచార్జ్ పవన్ మాట్లాడుతూ పిల్లల చదువులో తల్లిదండ్రులు పాత్ర కీలకమని, పిల్లలు ఇంటి దగ్గర ఏం చేస్తున్నారో గమనించాలని కోరారు. ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి మార్కులు సాధించాలని కోరారు.

## బుద్దా వెంకన్నను కలిసిన ఎమ్మెల్సీ చిరంజీవిరావు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ఇటీవల ఉత్తరాంధ్ర జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన నేపథ్యంలో వేపాడ చిరంజీవిరావు ఆదివారం విజయవాడ నగరంలోని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జ్ బుద్దా వెంకన్న కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న, కేశినేని శినాథ్ (చిన్ని)ను చిరంజీవిరావు మర్యాదపూర్వకంగా కలిశారు. బుద్దా వెంకన్న, కేశినేని శివనాథ్‌లు ఎమ్మెల్సీగా ఎన్నికైన వేపాడ చిరంజీవిరావుని పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మరియు దామరచర్ల సత్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

జిల్లా వార్తలు 5

సోమవారం 20 మార్చి 2023

## శ్యామ్ కిషోర్ ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీ శివారు

ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్యామ్‌కిశోర్

పల్లెపాలేనికి చెందిన విశ్వనాథపల్లి శివనాగేశ్వరరావు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు బాధితునికి రూ 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం శ్యామ్ కిషోర్ బాధిత కుటుంబ వద్దకు వెళ్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిక్చర్స్ ద్వారా ఈ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు లక్ష్మీపురం ఆంజనేయులు, నాగిడి శ్రీనివాసరావు, నాగిడి రాంబాబు, సింగోతు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో విజయం మాదే : వర్ల

**ప్రజాశక్తి-పమిడిముక్కల**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. పమిడిముక్కల

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వర్ల కుమార్‌రాజా

మండలంలోని కపిలేశ్వరపురంలో ఇటీవల మరణించిన ముస్లిం నాయకుడి కుటుంబాన్ని ఆదివారం ఆయన సందర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవినీతిమయంగా మారిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తాటినేని రామబ్రహ్మం, దండమూడి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి కోర్టు న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారిని ఆదివారం కర్నూలు ఏసిబి కోర్టు న్యాయమూర్తి ఎం.వెంకటరమణ దంపతులు దర్శనం చేసుకున్నారు. ఆలయ చైర్మన్ శేషం గోపి, కార్యనిర్వహణాధికారి సురేష్‌బాబులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఫొటోను అందజేస్తున్న ఇఒ, ఛైర్మన్

# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమించాలి

## వర్ధంతి సభలో సిపిఎం నేతల పిలుపు

**ప్రజాశక్తి - మొవ్వ**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కీర్తిశేషురాలు మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి

నివాళులర్పిస్తున్న సిపిఎం వై.నరసింహారావు, ఆర్.రఘు తదితరులు

వై.నరసింహారావు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘులు పిలుపునిచ్చారు. ఆదివారం మొవ్వ మండలం చినముత్తేవిలో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు వి.జ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో వై.నరసింహారావు, ఆర్.రఘులు మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలిగా, సిపిఎంలో కీలక నాయకురాలిగా ఆమె క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. మల్లు స్వరాజ్యం పోరాట పటిమ అనుసరణీయమని కొనియాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా వేలాదిమంది ప్రజలతో మల్లు స్వరాజ్యం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేశారు. అనేకసార్లు నిర్బంధం, జైలు జీవితం, రహస్య జీవనం గడిపిన స్వరాజ్యం ఎప్పటికప్పుడు రెట్టించిన ఉత్సాహంతో ప్రజలను కూడగట్టి పోరాటాలను కొనసాగించారని వివరించారు. తొలుత మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, కె.శివనాగేంద్రం, నాయకులు ఆర్ సిపి రెడ్డి, శీలం నారాయణరావు, వాకా రామచంద్రరావు, ఎండి కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## సుఖవేణమ్మకు ఘన నివాళి

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

మాజీ సమితి అధ్యక్షులు అన్నపురెడ్డి సత్యనారాయణ సతీమణి సుఖ వేణమ్మ పెద్దకర్మ కార్యక్రమం ఆదివారం వారి స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొని సుఖ వేణమ్మ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండే రాఘవ, కర్ర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మినుమును పరిశీలిస్తున్న బుద్ధప్రసాద్ తదితరులు

## రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి : బుద్ధప్రసాద్

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

దివిసీమలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ డిమాండ్ చేశారు. అవనిగడ్డ మండల పరిధిలోని మోదుమూడి గ్రామా పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలను ఆదివారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా వర్షాల కారణంగా తడిచి మొలకలు వస్తున్న మినుము ఓదెలను పరిశీలించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ దివి ప్రాంతంలో రైతుల పరిస్థితి దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్న చందంగా తయారైందన్నారు. డిసెంబర్ నెలలో కురిసిన వర్షాలకు వరి పంట మొలకలు వచ్చి రంగు మారితే ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు అష్ట కష్టాలు పడ్డారన్నారు. నేడు మినుము పంట చేతికందే దశలో కురిసిన వర్షాలు మరోమారు రైతును కోలుకోలేని దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరిలో వచ్చిన నష్టాలను మినుము పంట ద్వారా భర్తీ చేసుకోవచ్చని రైతు భావించారని అయితే అందుకు తగ్గట్టుగానే పంట కూడా ఆశాజనకంగా ఉన్నప్పటికీ సరిగ్గా పంట చేతికి వచ్చే సమయంలో కురిసిన వర్షాలు రైతును మళ్ళీ కోలుకోలేని దెబ్బతీశాయని తెలిపారు. వరస నష్టాలతో ధైర్యం కోల్పోతున్నాడన్నారు. కొన్నిచోట్ల ఆత్మహత్యలే శరణ్యం అంటూ దిగాలు పడుతున్నారన్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం వారిని ఉదారంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపట్టే నష్టపరిహార అంచనాల విషయంలో కూడా ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిజంగా పంట నష్టపోయిన రైతులు తమకు ఏ విధమైన పరిహారం అందలేదని చెబుతూ ఉండగా ముఖ్యమంత్రి బటన్ నొక్కి రైతులను ఆదుకున్నామని ప్రకటనలు ఇస్తున్నారన్నారు. నష్టం అంచనాలను రూపొందించే అధికారులు నిజంగా పంట నష్టపోయి ఇబ్బందులు పడుతున్న రైతులకు న్యాయం జరిగేలా అంచనాలు రూపొందించాలని బుద్ధ ప్రసాద్ కోరారు. బుద్ధప్రసాద్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, బచ్చు రఘునాథ్, కర్ర సుధాకర్, రైతులు బచ్చు మల్లి, మత్తి రేణుకయ్య, వీర రాఘవులు, బచ్చు బద్రీ నారాయణ, బచ్చు శ్రీను, కమ్మిలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపును ఆపలేరు : కొల్లు రవీంద్ర

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

పట్ట భద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తమ పార్టీ విజయం రాష్ట్ర ప్రజల విజయంగా మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అభివర్ణించారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకుల అక్రమాలు, విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ చేసిన తెలుగుదేశం విజయాన్ని ఆపలేకపోయాయన్నారు. మూడు రాజధానులు సిద్ధాంతాన్ని బంగాళాఖాతంలో కలిపారన్నారు. 9 జిల్లాలు, 108 నియోజకవర్గాల్లో టీడీపీకి మద్దతుగా స్పష్టమైన తీర్పునిచ్చారన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

కుప్పంలో ప్రతాపాన్ని చూపిస్తున్నామనీ వైసిపి వారు పులివెందులలోనే వారి పని అయిపోయిందన్నారు. నియంతృత్వ పోకడలతో వెళ్లిన వారంతా చరిత్రలో మట్టికరిచిపోయారని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాభిప్రాయం ఏవిధంగా ఉంటుందో ప్రజలు స్పష్టంగా తీర్పు ఇచ్చారన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇదే సోపానమనేది ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. ఎన్నికల ఫలితాలతో మతిచలించి వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి, బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతున్నారన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు మూడు రాజధానులు కోరుకోవడం లేదనేది ఈ తీర్పుతో మరోసారి స్పష్టమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి ఇలియాస్ పాషా, మండల కార్యదర్శి కుంచె నాని తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం వెంటనే ప్రకటించాలి : జనసేన

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

గడచిన మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న మినుము, పెసర, మామిడి లాంటి పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ నాయకులు మండల పరిధిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఎకరానికి 8 బస్తాల దిగుబడి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అకాల వర్షాలతో రెండు బస్తాలు మాత్రమే పంట చేతికి వచ్చే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మాండూస్ తుఫాన్ సమయంలో కోత కోసి పనలపై ఉన్న వరి పంటకు పరిహారం ఇవ్వలేదని కోయకుండా ఉన్న పంటకు మాత్రమే పరిహారం ఇచ్చారన్నారు. ఇప్పుడు కూడా పనపై ఉన్న మినుము పంటకు కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పరిహారం ఇచ్చే విషయంలో కూడా అధికారులు ప్రభుత్వ ఆదేశాలతో వైసిపి సానుభూతిపరులకు మాత్రమే ఇస్తూ తారతమ్యాలు చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, ఎంపీటీసీ సభ్యులు కటికల వసంత్, మోదుమూడి గ్రామ పార్టీ అధ్యక్షులు బచ్చు వెంకటనారాయణ, అశ్వరావు పాలెం గ్రామ ఉపసర్పంచ్ ఎక్కటి నాగరాజు, బచ్చు

పంటలను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

శ్రీహరి, బచ్చు ప్రశాంత్, వార్డ్ సభ్యులు అడపా ప్రభాకర్, కమిలి సాయి భార్గవ, బచ్చు రఘునాథ్, అంజి కరుణ, దాసినేని నాగరాజు, ఉప్పుశెట్టి శ్రీను, గౌస్ కాటమ, కోసూరు అవినాష్, గరికపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు కూడా నియోజకవర్గంలోని ఆరు మండలాలలోని దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ఎకరాకి రూ.16 వేల పెట్టుబడులు పెట్టి చేతికి వచ్చే సమయానికి వర్షాలకు పంటలు దెబ్బ తిన్నందున ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కుటుంబమంతా చూడదగ్గ సినిమా 'బలగం'

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** బలగం చిన్న సినిమాను పెద్ద హిట్ చేసిన ప్రేక్షక దేవుళ్లకు అభినందనలని, అలాగే కుటుంబమంతా కలసి

చూడదగిన సినిమా బలగం అని ప్రముఖ హాస్యనటుడు, చిత్ర దర్శకులు వై.వేణు అన్నారు. బలగం చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ బెంజిసర్కిల్ వద్ద గల ట్రెండ్‌సెట్ మాల్‌లో ఆదివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ బలగం చిన్న సినిమా సూపర్‌హిట్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో హీరో ప్రియదర్శి, హీరోయిన్ కావ్య కళ్యాణ్‌రామ్, నిర్మాతలు హర్షిత్ రెడ్డి, హన్షిత పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్బంధ తీరు మారదా?: బాబూరావు

**ప్రజాశక్తి-విజయవాడ:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కనీసం వినతిపత్రం సమర్పించడానికి కూడా అవకాశం ఇవ్వకుండా నిర్బంధాన్ని ప్రయోగించడం సిగ్గుచేటు అయిన విషయం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం తిరువూరు పర్యటన సందర్భగా ఆ ఏరియాలోని సిపిఎం నేతలను అరెస్ట్ చేయడం, నిర్బంధించడందానిని ఖండిస్తూ బాబూరావు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని శాసనమండలి ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పినా, ప్రభుత్వం తన తీరు మార్చుకోకుండా అణిచివేత చర్యలకు పాల్పడటం తగునా? ప్రభుత్వ నిర్బంధాన్ని విడనాడాలి, గహ నిర్బంధంలో ఉన్న నేతలను విడుదల చేయాలి డిమాండ్ చేశారు. తిరువూరు నియోజకవర్గం, పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై ముఖ్యమంత్రి జగన్ స్పందించాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. విద్యా దీవెనలో బటన్ నొక్కటానికి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జిల్లా, తిరువూరుకి వస్తున్న సందర్భంలో జిల్లాలో పలు ప్రాంతాల్లో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులను గృహ నిర్బంధం చేయటం, బెదిరింపులకు పాల్పడటం శోచనీయమని అన్నారు.

## అత్యాధునిక విధానాలతో కొలరెక్టర్ కేన్సర్‌కు చికిత్స

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ:** అత్యాధునిక వైద్య విధానాలతో కొలరెక్టల్ క్యాన్సర్‌కు చికిత్స అందించవచ్చని ప్రముఖ వైద్యులు, మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ జి.కృష్ణారెడ్డి అన్నారు. నగరంలోని ఓ హెూటల్‌లో కొలరెక్టల్ క్యాన్సర్ అనే అంశంపై కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమం మణిపాల్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈసందర్భంగా క్యాన్సర్ చికిత్సా విధానంలో వస్తున్న ఆత్యాధునిక వైద్య విధానాల గురించి వైద్యులు వివరించారు. తొలుత ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సరైన అవగాహన లేకపోవడంతో పాటు రోగ నిర్ధారణలో ఆలస్యం కారణంగా చాలా మంది క్యాన్సర్ చివరి దశలో హాస్పటల్‌లో చేరుతున్నారన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, నిర్ణీత కాలానుగుణంగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. క్రమం తప్పకుండా

వ్యాయామం చేయడం సరైన సమయానికి బోజనం చేయడం వంటి అలవాట్లు చేసుకోవాలన్నారు. మద్యం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటే కొలరెక్టల్ క్యాన్సర్‌ను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వి.ధర్మేంద్ర, మణిపాల్ హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమ్ విద్యాసంస్థల రజతోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** శ్రీ గౌతమ్ విద్యా సంస్థల రజతోత్సవ వేడుకలు చిట్టినగర్ శ్రీ నగరాల సీతారామ స్వామి కళ్యాణ మండపంలో ఆదివారంఘనంగా జరిగాయి. పాఠశాల అధినేత ఎన్. సూర్యారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఆదివాఉం ఉదయం పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, లయన్ శాంతి, స్థానిక కార్పోరేటర్ ఆదిలక్ష్మి, పిళ్ళ శ్రీను, రాజారావు, అప్పారావు, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వివిధ క్రీడాలలో గెలుపొందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ మరియు ప్రశంసా పత్రాలను అతిథుల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సరీ క్లాస్ నందు ఒమ్మి వింధ్య ప్రసాద్‌కు గోల్డ్ మెడల్ మరియు ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం విద్యార్థులను ఊరుతలను ఉగించేలా చిన్నారులు ప్రదర్శించిన సంస్కతిక కార్యక్రమములు ఎంతగానో అలరించాయి. అనంతరం సాయంత్రం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పౌర సరఫరా మరియు వినియోగ దారుల శాఖా మంత్రి వెంకట నాగేశ్వరరావు, మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం చైర్మన్ విజయబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ గౌతమ్ విద్యాసంస్థ 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు నిర్వహించుకోవటం అభినందనీయమన్నారు. కొన్నివేలమంది విద్యార్థినీ, విద్యార్థులు దేశ విదేశాలలో స్థిరపడ్డారని తెలిపారు. సాధార ఫీజులతో అందరికీ అందుబాటులో ఉంటూ తీర్చిదిద్దుతున్న పాఠవాల నిర్వాహకులు సూర్యారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తులసి, శ్రీరామ్, ఇన్‌చార్జిలు మధులత, ఉమ, రేష్మా అనురాధ, రమ, యమున పాల్గొన్నారు.

## మల్లెతీగ ఆధ్వర్యంలో 21న ఉగాది ఉత్సవాలు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** నవ్యాంధ్ర రచయితల సంఘం-మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవం, ఉగాది పండుగల సందర్భంగా మార్చి 21న మంగళవారం విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయం ఆడిటోరియంలో 'ఉగాది ఉత్సవాలు' జరుపుతున్నామని కార్యక్రమ నిర్వాహణ కమిటీసభ్యులు కలిమిశ్రీ, యేమినేని వెంకటరమణ, డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్, కుర్రా సురేష్ బాబు, చొప్పా రాఘవేంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలలో సాహిత్య, సాంస్కతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉగాది కవి సమ్మేళనం, ఉగాది పురస్కారాలు, కవులు, రచయితలు, కళాకారులకు ఉగాది సత్కారాలు, పుస్తకావిష్కరణలు వుంటాయి.

## ఉచిత వైద్యశిబిరం

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ ఒబా డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య సేవా కార్యక్రమం ఆపిల్ డెంటల్ ఇంటర్నేషనల్ హాస్పిటల్లోనూ, అయాన్ కంటి ఆసుపత్రిలోనూ అను న్యూరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగరి ఇఎన్‌టి హాస్పిటల్ వారు కూడా పాల్గొని సేవలందించారు. ఈ మెగా ఉచిత వైద్య సేవా కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ దేవినేని కిషోర్ కుమార్, విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ ఒబా డివిజన్ అధ్యక్షులు రాజు డేవిడ్ దొంతులూరి పాల్గొన్నారు.

## పండ్ల రసాలు పంపిణీ

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** బిజెపి నాయకులు కొరగంజి భాస్కరరావు కుమార్తె వెంకట కోమలి- అమిత్ విక్రమ్ (రష్యా) 11వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రథం సెంటర్ ఫ్లై ఓవర్ కింద నిరుపేదలకు చక్కెరకేళి జ్యూస్ 400, 200 గ్లాసుల నల్లద్రాక్ష జ్యూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాబ్యాంకు మాజీ అధ్యక్షులు కొరగంజి ప్రభాకరరావు (భాను), శ్రీ నగరాల దేవస్థానం మాజీ సహాయ కార్యదర్శి మజ్జి ఈశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు పోతిన వరప్రకాష్ పాల్గొన్నారు.

## మొదటిపేజీ తరువాయి

### అకాల వర్షం ... పంటలకు నష్టం

దీనితో రైతు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా చేసిన అప్పులు ఏ విధంగా తీర్చాలో తెలియక సతమతమవుతున్నారు. అకాల వర్షం, పెనుగాలులు ఉయ్యూరు మండల పరిధిగ్రామాల్లో అరటి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. శనివారం రాత్రి పెనుగాలులు వీచి, భారీవర్షం కురవడంతో పెదఓగిరాల, గండిగుంట, ఆకునూరు గ్రామాల పరిధిలో వాణిజ్య పంటలు నేలవాలాయి. నష్టం వాటిల్లింది. మొక్క జొన్న కండిలు ముదురుతున్న తరుణం, అరటి చెట్లు గెలలు వేస్తున్న సమయంలో గాలులకు నేలకొరిగి నష్టం కలిగించింది. పండించిన పంట చేతి కొస్తున్న తరుణంలో వర్షం, గాలి దెబ్బతీసిందని, ప్రకతి వైపరీత్యాలు రైతులను కోలుకోకుండా చేస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు.

**అధికారుల పరిశీలన**

గండిగుంట గ్రామ పరిధిలో నెలకొరిగిన మొక్కజొన్న పంటను గన్నవరం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సునీల్, మండల వ్యవసాయ అధికారి నిస్సీ గ్రేస్ ఆదివారం పరి శీలించారు. గాలులు, వర్షాలకు దెబ్బతిన్నపంటను లెక్క కట్టి ప్రభుత్వానికి నివేదిక అం దజేస్తామని పేర్కొన్నారు. అలాగే విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిని అనుకుని మండల పరిధి గ్రామాల్లో ఉన్న సర్వీసు రోడ్లపై వర్షపు నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. ఆకునూరు, గం డిగుంట, ఉయ్యూరు, మంటాడ, తాడంకి గ్రామాల సమీపాన జాతీయహదారులపై అ ండర్ పాస్ల వద్ద, సర్వీసురోడ్లపై కొద్దిపాటి వర్షానికి సైతం నీరు నిలిచింది. **ప్రజాశక్తి-కంచికచర్ల:** ఈ ఏడాది మిర్చి పంట ఆదుకుంటాదని అనుకునేలోపే అకాల వర్షంతో మిర్చి రైతుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. గత మూడు రోజుల పాటు వాతావరణంలో మార్పు చోటుచేసుకుని, సాయంత్రం అయ్యిందంటే చాలు ఈదురు గాలులతో ఓ మోస్తరు వర్షం కురవడం ప్రారంభం అవుతుంది. ఇప్పటికే మిర్చి కోతలు కోసి, కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి పంట తడిసి ముద్దయింది. కొందరు రైతులు వాతావరణ మార్పును గమనించక కల్లాల్లో మిర్చి పంటపై రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో మిర్చి తడిసింది. మరికొందరు రైతులు అప్రమత్తమై మిర్చి రాశులపై టార్పాలిన్లు, బరకాలు కప్పి, మిర్చి వర్షం బారిన తడవ కుండా రక్షించుకున్నదమనుకున్న లాభం లేక పోయింది. తడిసిన పంట రంగు మారి నాణ్యత కోల్పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### రూ.15 లక్షలు నష్టపరిహారం

జరిపించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు అందరికీ పియఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చర్చల్లో ఎన్‌టిటిపిఎస్ డిఇ టి.శేషగిరిరావు, జనసేన నాయకులు అక్కల గాంధీ, సురేష్, నాగబాబు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎం.మహేష్, టిఎన్‌టియుసి నాయకులు దుర్గారావు, పి.సాంబశివరావు, నాగేశ్వరరావు, యుఇఇయు రీజనల్ కార్యదర్శి వాసుదేవన్, 1104 నాయకులు సత్యనారాయణ, సైట్ ఇంజనీర్ శ్రీనివాస్, సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కమిటీ కార్యదర్శి ఎం.మహేష్ పాల్గొన్నారు.

### సిఎం పర్యటనలో ముందస్తు అరెస్టులు

మండలలో కిడ్నీ సమస్య, రెండు సంవత్సరాలుగా రైతులకు రావాల్సిన ధాన్యం డబ్బులు విషయంలో సీపీఎం నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్తారనే భయంతో సీపీఎం నాయకులును ఇళ్ల నుంచి బయటకు రానీయకుండా నిర్బంధించారు. కంభంపాడు గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావును, చీమలపాడు గ్రామంలో పానెం ఆనందరావును,గొల్లమందల తండాలో సర్పంచ్ డి.రాముడును, రేపూడి తండాలో బి. గోపిరాజును నిర్బందించారు. ఇదిలా ఉండగా రైతులకు రావాల్సిన ధాన్యం డబ్బులు విషయమై ఎ.కొండూరు మండలం రైతుసంఘం కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి, రైతులతో కలిసి విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లటానికి బయలుదేరగా ఆయనతో పాటు రైతులను పోలీసులు కంభంపాడులో అడ్డగించి ఎ.కొండూరు పోలీసు స్టేషన్‌కి తీసుకొచ్చారు. దీంతో అమ్మిరెడ్డి రైతులకు న్యాయం చేయాలని రైతులతో కలిసి స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఈ ధర్నాలో రైతులు భరోతు కేవల, వెంపాటి శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**మైలవరం :** జగనన్న విద్యా దీవెన సీఎం జగన్ తిరువూరులో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం తెల్లవారుజామున సిపిఎం రైతు సంఘం, సిఐటియు నాయకులను హౌస్ అరెస్టు చేశారు. ముందుగా ఎలాంటి నోటీసులవ్వకుండా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. రైతాంగ సమస్యలను సీఎం దష్టికి తీసుకెళ్లడానికి అవకాశం కల్పించాలని అధికారులను కోరగా అందుకు విరుద్ధంగా హౌస్ అరెస్టులు చేయటం ఏమిటని, ప్రజాస్వామ్యంలో సిగ్గుచేటని సిపిఎం మండల కార్యదర్శి రావూరి. రమేష్ విమర్శించారు. హౌస్ అరెస్ట్ చేసిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్. సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల. వెంకటరెడ్డి ఉన్నారు.

## కొండారెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-విజయవాడ:** 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి జన్మదిన వేడుకలు డివిజన్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా కేక్‌ను కొండారెడ్డిచే కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఆపార్టీ తూర్పునియోజకవర్గం ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఇతర నేతలు కొండారెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు. డివిజన్‌లో పలుసేవా కార్యక్రమాలు ఈ సందర్భంగా జరిగాయి. యూత్, పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జిల్లా న్యాయ స్థానము, విజయనగరం వారు కోర్టులో**
**M.V.O.P. 399/2022**

బిట్వీన్:
గొర్లె అరుణ మరియు 4గురు .....పిటీషనర్స్
అండ్:
పాపగంటి యేసు వగైరాలు ......రెస్పాండెంట్స్
టు
**రెస్పాండెంట్ నెం.2**
శ్రీమతి గుడే సులోచన w/o వెంకట కృష్ణా రావు
D.No.10-291/1, రైతుపేట, సిఎం రోడ్, నందిగామా, కృష్ణా జిల్లా

పైన వాజ్యంలో పిటిషన్ దాఖలు చేసినందున ఇందు విషయమై నీకు ఆక్షేపణలు ఉన్న యెడల **తేదీన 31.03.2023 ఉదయము 10.30 గంటలకు** స్వయం గా గాని వకీలు ద్వారా గాని ఈ కోర్టువారి ఎదుట హాజరు కావలయునని లేని యెడల సదరు విషయమై నీ పరోక్షంన విచారించి తీర్మాణం చేయుదురని తెలియజేయడమైనది.

**గేదెల సత్యం**
న్యాయవాది
విజయనగరం,
సెల్ : 9490462329

**BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURT AT : : SECUNDERABAD**
O.P. No. 433 of 2022

Between:
Smt. Vooradi Laxmi& Others ... Petitioners
**And**
Mr. Galanki Ajay & others ... Respondents

To
1. Mr. Galanki Ajay, S/o. Galanki Kumar, Aged: Major, Occupation; Rider-cum owner, R/o. H. No.3/8, Sitarampuram Village, Bapulapadu Mandal, Krishna Dist., AP State - 521333.

**NOTICE**

Please take notice that in the above matter the petitioner had filed case against you Respondent No.1 for compensation for Rs.8,00,000/- and the same is posted for your appearance on 24-04-2023.

You are advised to appear on **24-04-2023** at **10-30** a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

**(BY THE ORDER OF THE COURT)**
**M/s. CHINTALA YADAIAH**
**R. ANJAIAH**
Date: 19 -03-2023 Advocates
Hyderabad. 23-78/11, 15 th cross, R. K. Nagar, Anandbagh, Malkajgiri,Hyderabad-47.
9849269006, 9701814442

## ఉత్సాహంగా క్యూరియస్ మైండ్స్ వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-విజయవాడప్రతినిధి**

క్యూరియస్ మైండ్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. విజయవాడలోని ఒక హోటల్‌లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల ఆట పాటలు, ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ నత్యాలతోపాటు ఆధునిక పాటలకు ఏడాదిన్నర వయసు గల పిల్లల నుంచి పెద్ద పిల్లలు డ్యాన్సులు వేసి అలరించారు. క్యాట్ వాక్ మాదిరిగా పిల్లలు చేసిన పాషన్ వాక్ ఆశ్చర్యపరిచింది. ప్రదర్శనల తర్వాత పిల్లలందరికీ సర్టిఫికెట్లు, మెడల్స్ అందించే స్నాతకోత్సవ

వార్షికోత్సవ వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ వ్యవస్థాపకురాలు, హెడ్ యాస్మీన్ షరీఫ్ మాట్లాడుతూ రెజియో ఎమిలియా ప్రి స్కూల్ స్ఫూర్తితో విజయవాడలో నిర్వహిస్తున్న మొట్ట మొదటి స్కూల్ తమదేనని తెలిపారు. రెజియో ఎమిలియా విధానం ప్రకారం పిల్లలకు ప్రాథమిక దశలోనే బోధించడంతోపాటు నేర్చుకోవడం, వాదనా పటిమలను పెంపొందిస్తున్నట్లు చెప్పారు. విద్య అంటే కేవలం బోధన మాత్రమే కాదని పిల్లల్లో ఆలోచనా శక్తిని పెంచడానికి శిక్షణ ఇవ్వాలనే ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ సూత్రీకరణను తమ పాఠశాలలో అమలు చేస్తున్నామన్నారు. ప్రతి పండుగను, ప్రతి దినోత్సవాన్ని ప్రత్యేక ఈవెంట్లుగా నిర్వహిస్తూ పిల్లలను మరింత చురుగ్గా ఉండేలా చూస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి అంతర్గత సామర్థ్యం బయటకు వెలికితీసి తద్వారా వారు విద్యలో ముందుకెళ్లేలా తమ విద్యా విధానం ఉంటుందని తెలిపారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

**ప్రజాశక్తి-పమిడిముక్కల**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందనిహనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు అన్నారు. మండలంలోని మంటాడ, హనుమంతపురం గ్రామాల్లో ఈనెల 25న చేపట్టనున్న ఆసరా కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. డ్వాక్రా మహిళలు మరింతగా ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి సిఎం కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, దారపు రమాదేవి, మునిపల్లి అలెఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్యామిలీ గ్లోరీ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట**

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆదివారం ఫ్యామిలి గ్లోరీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్చి నెల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ లావణ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రుల పాదాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్, కె. లావణ్య మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు, కాలక్రమేణా మానవతావిలువలు నశించిపోతున్నాయని, చిన్నతనం నుంచే పిల్లలకు తల్లి, తండ్రి, గురువు, దైవం సమాజం పట్ల గౌరవం అలవాటు చేయాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు అని గుర్తించి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థికి విద్యతోపాటు సమాజం పట్ల అవగాహన కలిగించడానికి శ్రీచైతన్య చేస్తున్న కషిని గుర్తించి విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నారని, ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం మురళీ కష్ణఆర్ ఐ టి వినోద్, డీన్.వి.కష్ణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మునియ్య అరెస్ట్ అక్రమం : టిడిపి

**జగ్గయ్యపేట :** ఎన్ టి ఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య అక్రమ అరెస్టు సిగ్గు చేటుని దీనిని పూర్తిగా ఖండిస్తున్నట్లు టిడిపియుసి రాష్ట్ర కార్యదర్శి మాదుగుల సురేష్ అన్నారు. ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఒక దళిత నాయకుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తూ స్వయం కషితో పార్టీలో ఎంతో ఎదిగిన ఒక దళిత నాయకుడిని ఇలా అమానుషంగా అక్రమ అరెస్టులు చేయడం దారుణమన్నారు.

చెక్కును అందజేస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

## పేద విద్యార్థుల చదువుకు ప్రభుత్వం ప్రాధాన్యత : కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న లక్ష్యం నెరవేర్చేందుకు ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకం క్రింద పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష అన్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో జగనన్న విద్యా దీవెన పథకం క్రింద రాష్ట్రవ్యాప్తంగా బటన్ నొక్కి నిధుల విడుదలను సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్ నుండి ఈ కార్యక్రమాన్ని లైవ్లో వీక్షించిన అనంతరం విద్యార్థులకు, వారి తల్లులకు జగనన్న విద్యా దీవెన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా పరిధిలో డిగ్రీతో పాటు, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ వంటి వృత్తి విద్యాకోర్సులు చదువుతున్న 138 కళాశాలలకు చెందిన 33,946 మంది విద్యార్థులు 29,865 మందికి పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రింద రూ.29.33 కోట్లను విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఫణి ధూర్జటి, జిల్లా బిసి సంక్షేమ సాధికారత అధికారి ఎ.శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కోఆర్డినేషన్ హరనాథ్, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

## 72 మందికి వైద్యపరీక్షలు

**ప్రజాశక్తి-గన్నవల్లేరు**

స్థానిక లయన్స్ సేవా భవనంలో ఆదివారం ఉచిత మధుమేహ వ్యాధి శిబిరాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. డాక్టర్ రజిని 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు వైసిపి ప్రసాద్, సిహెచ్ బాలాజీ, రాజా, సుధాకర్, సుజాత, రవీంద్ర పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

## సిఎం సహాయ నిధి అందజేత

**ప్రజాశక్తి-గన్నవరం**

విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు గ్రామానికి చెందిన పున్నాన శ్రీరామ మూర్తి కుమార్తె పున్నాన షర్మిల (5) పుట్టుకతోనే వినికిడి సమస్యతో బాధపడుతున్నారు. ఆమెకు చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి నగదు మంజూరు అవ్వగా దానిని ఆదివారం పంపిణీ చేశారు. వినికిడి సమస్యను గుర్తించిన అనంతరం ఆమె తల్లిదండ్రులు గుంటూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా వివిధ పరీక్షలు నిర్వహించిన అనంతరం బాలికకు శస్త్రచికిత్స చేయాల్సివుందని తెలిపారు. దానికి రూ.8 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. శ్రీరామమూర్తి గ్రామ వైసిపి నాయకుల ద్వారా శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీని కలిసి తమ సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వంశీ ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.5.30 లక్షలు ఆర్థిక కసహాయాన్ని మంజూరు చేయించారు. మిగిలిన మొత్తాన్ని కూడా హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి తన సొంత నిధుల నుండి చెల్లిస్తానని వారికి హామీ ఇచ్చి వైద్యం ఆలస్యం చేయకుండా చూడాలని యాజమాన్యానికి సూచించారు. నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో బాపులపాడు ఎంపీపీ యరగొర్ల నగేష్, నాయకులు అబ్దుల్ కలాం, మెండెం రాంబాబు, నీలం బాలు, తిరివీధి రంగారావు, సర్నాల ఆంజనేయులు, కొసరాజు శశిధర్, షేక్ కరిముల్ల, యరగొర్ల వెంకటేశ్వరరావు, గుత్తా ప్రసాద్ తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు చెక్కును షర్మిల కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ముగిసిన ఉపాధి గ్రామ సభలు

**ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2021-2022 ఆర్థిక సంవత్సరంలో 14వ విడత సామాజిక తనిఖీలు ఉంగుటూరు మండలంలో ఆదివారం ముగిశాయి. 1- 4- 21 నుండి 31-3-2022 మధ్యకాలంలో జరిగిన 1114 పనులకు గాను కూలీలకు అయిన ఖర్చు రూ.7.16 లక్షలు చేయగా వాటిపై సామాజిక తనిఖీ బృందం వారు 27

మాట్లాడుతున్న ఎంపిడిఒ శేషగిరిరావు

గ్రామాల్లో ఎస్ఆర్పీలు, డిఆర్పిల ఆధ్వర్యంలో గ్రామసభల ద్వారా, ప్రతి ఇంటికి వెళ్లి భౌతిక పరిశీలన చేసి తనిఖీలు చేశారు. చివరిరోజు ఆముదాలపల్లి, ముక్కపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభలు నిర్వహించారని ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. ముక్కపాడు గ్రామంలో కూలీలకు అయిన ఖర్చు 27 పనులు గాను రూ.35,74,600, ఆముదాలపల్లి గ్రామంలో 36 పనులు గాను, కూలీల కైనా ఖర్చు రూ.39,11,792పై సామాజిక తనిఖీ చేశారు. మంగళ వారము ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక జరుగుతుందని ఎంపిడిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి రంజిత్, రమేష్‌బాబు, ఎస్ఆర్పి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచులు, ఉపాధి హామీ కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ సెక్రటరీలు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీకి తరలి రావాలి

**ప్రజాశక్తి-గన్నవరం**

బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ ఐదో తేదీన జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున

కరపత్రాలను పంపిణీచేస్తున్న నాయకులు

ప్రజలు తరలిరావాలని కోరుతూ వీరపనేనిగూడెం గ్రామంలో ఆదివారం ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు మండల నాయకులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మికుల మనుగడకు ప్రమాదం వాటిల్లిందన్నారు. కరపత్రాల పంపిణీ ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాశక్తి-చల్లపల్లి**

చల్లపల్లి మండలం వెలివోలు గ్రామానికి చెందిన మురాల అశోక్(30) కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నాడు. లారీ డ్రైవర్‌గా జీవిస్తున్న అశోక్ సుమారు ఒక సంవత్సరంన్నర క్రితం అదే గ్రామానికి చెందిన కీర్తిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. అనంతరకాలంలో అత్తాకోడళ్లకు మధ్య అభిప్రాయబేధాలతో తరచూ గొడవలు జరుగుతుండటంతో మద్యానికి బానిసయ్యాడు. సుమారు మూడు నెలల నుండి భార్యాభర్తలిద్దరూ వేరువేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో అశోక్ వెలివోలు గ్రామంలోని కెఇబి కాలువపై ఉన్న వంతెనకు ఎదురుగా హిందూ శ్మశాన వాటిక సమీపంలో శనివారం రాత్రి చెట్టుకు ఉరేసుకుని చనిపోయాడు. గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకొని వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# పేదల జీవితాల్లో వెలుగునింపటమే ప్రభుత్వ ధ్యేయం

## సిఎం సభలో సైడ్‌లైట్స్

**ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరులో జగనన్న విద్యా దీవెన నిధులను విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలోకి బటన్ నొక్కి జమ చేసిన ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని విజయ వంతం చేయటానికి అధికారులు మల్లగుల్లాలు పడ్డారు. ముఖ్యమంత్రి సభకు ప్రజలను అధి కంగా తరలించేందుకు వెలుగు, మెప్మా అధికారులు వారం రోజుల నుండి బుక్ కీపర్లకు, మహిళా సమాఖ్య కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో తరలించాలని అదేశాలిచ్చారు. దీనితో వారంతా గ్రూపు లీడర్లకి ఫోన్ చేసి మీ సభ్యులందరూ జగన్ మీటింగ్ కు రాకపోతే వైఎస్ఆర్ ఆసరా పథకం రాదని బెదిరించారు. నియోజకవర్గంలోని నాలుగు మండ లాలోని అన్ని గ్రామాల నుండి ఆర్ టిసి బస్సులలో డ్వాక్రా మహిళలను ముఖ్య మంత్రి సభకు తరలించారు. మరోపక్క కళాశాల యాజమాన్యాలు తమ బస్సులలో విద్యార్థులను కూడా సభకు తీసుకువచ్చారు విజయవాడ, విసన్నపేట, మైలవరం ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని విజయ వంతంగా అధికారులు నిర్వహించారు. తిరువూరులోకి భారీ వాహనాలు రానివ్వకుండా ఏ.కొండూరు మండలం చీమలపాడు వద్ద, విస్సన్నపేట వద్ద దారి మళ్లించారు.

- రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

**ప్రజాశక్తి -తిరువూరు :** విద్య అనేది సంక్షేమం కాదు, పెట్టుబడని నమ్మి గత ప్రభుత్వాలకంటే భిన్నంగా నాడు రాజశేఖర్‌రెడ్డి ఏ స్ఫూర్తితో ఫీజు రీయింబర్స్ పథకాన్ని తీసుకొచ్చారో దానిని ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. తిరువూరులో శనివారం జరిగిన విద్యా దీవెన నిధుల విడుదల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రూ.లక్ష, రూ.1.20 వేల ఆదాయం వరకే పరిమితమైన ఈ పథకాన్ని పేదలందరు చదువుకునేలా రూ.2.50 లక్షల వరకు పెంచి సిఎం జగన్ అమలుచేస్తున్నారని చెప్పారు. దీనిని అడ్డుకోవడానికి కొంతమంది పెద్దలు, కొన్ని దుష్ట చతుష్టాలు, ప్రతిపక్షాలు ఎన్నో ఆటంకాలు కల్పిస్తున్నాయన్నారు. అయినా దేనికీ తలవంచ కుండా, అదరకుండా, బెదరకుండా తండ్రి తలపెట్టిన కార్యక్రమాన్ని నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో పేదలు, మధ్యతరగతి ప్రజల మనుగడ, శ్రేయస్సు కావాలంటే జగన్ నాయకత్వం ఉండాల్సిందేనన్నారు. తాను మంత్రిగా సుదీర్ఘకాలం చేశానన్నారు. ఎప్పు డూ ఇలాంటి కార్యక్రమాలు చూడలేదని చెప్పారు. ఇప్పుడు మాట్లాడు తున్న నాయకులకు అవకాశం

మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ, ముఖ్యమంత్రి జగన్

ముఖ్యమంత్రికి కానుక బహూకరిస్తున్న దృశ్యం

వచ్చినరోజు ఎందుకు చేయ లేదని, రేపు అధికారం ఇస్తే చేస్తామంటున్నారని, నమ్మవచ్చా, మీరే ఆలోచించండని బొత్స ప్రజలను కోరారు.

**టిడిపి హయాంలో జన్మభూమి కమిటీలదే పెత్తనం**

తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టిడిపి నాయకులు జన్మభూమి కమిటీల పేరుతో ప్రభుత్వ నిధులను దోచుకుతిన్నారని విమర్శించారు. ప్రభుత్వ పథకాలు రావాలంటే జన్మభూమి కమిటీలు చెబితేనే ఇచ్చేవారన్నారు. కానీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అలాంటి వాటికి స్వస్తిచెప్పి పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. 175కి 175 స్థానాల్లో గెలుపు వైసిపిదే అని చెప్పటానికి తిరువూరు నుండే సమర శంఖారావం ప్రారంభమైనట్లు చెప్పటానికి ఈ ఆశేష జన సమూహమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బిటెక్ విద్యార్థిని, విజయవాడ జీఎన్ఎమ్ నర్సింగ్ కళాశాల విద్యార్థిని కొమ్ముకూరి పాపలు జగన్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన అనేవి స్కీమ్స్ మాత్రమే కాదు, మాలాంటి ఎంతో మంది పేద విద్యార్థులకు అవి వరాలన్నారు. మాతల్లిదండ్రులు మమ్ములను ఎంతగానో చదివించాలనుకున్నా అంత స్థోమత లేదన్నారు. కానీ జగనన్న ముఖ్య మంత్రి అయిన తర్వాత ఈరోజున ఉన్నత చదువులు కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తానేటి వనిత,ఎంఎల్ఎలు మల్లాది విష్ణు, సామినేని ఉదయభాను, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు

## నగర పంచాయతీ చైర్‌పర్సన్‌కు అవమానం

**ప్రజాశక్తి-తిరువూరు :** తిరువూరులో జగన్న విద్యా దీవెన నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి బటన్ నొక్కి జమచేసిన ముఖ్య మంత్రి సభలో నగర పంచాయతీ చైర్ పర్సన్ కు గత్తం కాస్తూరిభాయికి అవమానం జరిగింది. ప్రోటోకాల్ ప్రకారం వేదికపై కి వెళుతున్న తనను మంత్రి బొత్సా సత్యనారాయణ ఎవరు మీరు, ఎందుకు వస్తున్నారని అడిగారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా తనను అవమానించారని కంట తడిపెట్టారు. బొత్సా వేదికపై ఉన్న జడ్పిటిసి రామచంద్రా రెడ్డిని, 10వ వార్డు కౌన్సిలర్ తంగిరాల వెంకటరెడ్డిని ఎవరామే అని అడిగారు. ఆమె నగర పంచాయతీ చైర్ పర్సన్ అని వారు చెప్పటంతో వేదిక పైకి రమన్నారు. కొద్ది సేపు వేదికపై ఉన్న ఆమె అవమానాన్ని జీర్ణించుకోలేక బయటకు వచ్చినట్లు పలువురు తెలిపారు. ఈపొర పాటుకు బాధ్యులైన అధికా రులపై ఫిర్యాదు చేస్తానని కస్తూరి బాయి తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

- కృష్ణా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరు

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) :** జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నట్లు కష్ణా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**ప్రశ్న:** జిల్లాలో గహ నిర్మాణ ప్రగతి ఎలా ఉంది ? నిర్మాణాలు ఏ విధంగా కొనసాగుతున్నాయి.

**జవాబు :** జిల్లాలో గహనిర్మాణం ప్రగతి వివరిస్తూ జిల్లాలో మొత్తం 93,245 గహాలు మంజూరు కాగా, 85,290 గ్రౌండింగ్ అయ్యాయని, 12,908 గహాల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. పూర్తయిన 12,908 గహాల్లో 75 శాతం ఇళ్లకు విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గ్రౌండింగ్ అయిన 85,290 గహాలకు గాను స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన 36,630 మందికి రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉగాది నాటికి 5 లక్షలు గహాలు పూర్తి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా కష్ణాజిల్లాలో 16,871 గహాల పూర్తి లక్ష్యానికి గాను 12,909 గహాలు పూర్తి చేసి 77 శాతం లక్ష్య సాధన చేసినట్లు తెలిపారు.

**ప్రశ్న :** జిల్లాలో ఈ-క్రాప్ ప్రక్రియ ఎంతవరకు పూర్తి అయ్యింది.

**జవాబు :** జిల్లాలో రబీలో ఈ-క్రాప్ నమోదు 95.48 శాతం (ఫార్మర్ ఆథంటికేషన్) పూర్తయ్యిందన్నారు.

**ప్రశ్న:** జిల్లాలో రీ సర్వే ప్రక్రియ ఎలా కొనసాగుతుంది.

**జవాబు :** జిల్లాలో మొదటి విడతలో 100 గ్రామాల్లో చేపట్టిన రీసర్వే నూరు శాతం పూర్తికాగా, స్టోన్ ప్లాంటేషన్ లక్ష్య సాధనకు సంబంధించి జిల్లాలో 66,757 స్టోన్స్ రిసీవ్ కాగా, ఇప్పటి వరకు 9,979 రాళ్లు పాతడం పూర్తయ్యిందన్నారు. డ్రోన్ ఫ్లైయింగ్ ప్రగతికి సంబంధించి కష్ణాజిల్లాలో 485 గ్రామాలకు గాను 444 గ్రామాల్లో డ్రోన్ ఫ్లైయింగ్ పూర్తయ్యిందన్నారు. రెండవ విడత జిల్లాలో 61 గ్రామాల్లో రీసర్వే చేపట్టగా, 55 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి కాగా, 8 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ జారీ చేయగా, ఒక గ్రామంలో ఫైనల్ ఆర్వోఆర్ పూర్తయ్యిందన్నారు.

**ప్రశ్న :** స్వామిత్వ పథకం కింద గ్రామాల్లో చేపట్టిన సర్వే పనులు ప్రగతి ఎలా ఉంది.

**జవాబు :** గ్రామాల్లో గ్రామ కంఠాలు సర్వే పనులు చేపట్టిన స్వామిత్వ పథకం క్రింద 67 గ్రామ పంచాయితీల మ్యాప్ రిసీవ్ అయ్యాయని, 41 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, 5 గ్రామాల్లో గ్రౌండ్ వ్యాలిడేషన్ పూర్తి అయిందని, 5 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.

**ప్రశ్న :** గ్రామ సచివాలయల నిర్మాణాల ప్రగతి ఎలా ఉంది.

**జవాబు :** జిల్లాలో గ్రామ సచివాలయ భవనాలు 387 మంజూరు కాగా, ఇప్పటిదాకా 158 భవనాలు పూర్తి అయ్యాయని మరో 58 భవనాలు పూర్తికావచ్చాయని అన్నారు. మంజూరైన 378 ఆర్బీకే భవనాలకుగాను 89 పూర్తి అయ్యాయని, మరో 28 పూర్తి కావచ్చాయని,

**ప్రశ్న :** జిల్లాలో వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలు ఎన్ని మంజూరు అయ్యాయి ఇప్పటి వరకు ఎన్ని పూర్తి అయ్యాయి

**జబాబు :** జిల్లాలో మంజూరైన 266 వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలకుగాను 60 పూర్తయ్యాయని, మరో 21 పూర్తికావచ్చాయని అన్నారు. గ్రామ సచివాలయాల వద్ద నిర్మించుటకు జిల్లాకు మంజూరైన 404 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సుకు గాను 368 పూర్తి చేసి 91 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు.

**ప్రశ్న:** ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు

**జవాబు :** జిల్లాలో ఉపాధిహామి పథకం క్రింద 74 లక్షల పని దినాల లక్ష్యానికిగాను 86.45 శాతం లక్ష్య సాధన పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా సగటు వేతన రేటు రూ.234.95 సాధించినట్లు తెలిపారు.

**ప్రశ్న:** ఆధార్ సీడింగ్ ప్రక్రియా ఎంత వరకు పూర్తయింది.

**జవాబు :** జిల్లాలో అధార్ సీడింగ్స్ 99.65 శాతం పూర్తి అయిందన్నారు.

**ప్రశ్న:** ఇంటి ఇంటి కి కుళాయి కనెక్షన్లు కింద ఇప్పటి వరకు ఎన్ని కనెక్షన్లు ఇచ్చారు.

**జవాబు :** జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం క్రింద 491 గ్రామ పంచాయితీల్లో 391 పంచాయితీల్లో పనులు ప్రారంభించినట్లు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయడం లక్ష్యం అన్నారు. వేసవిలో ఎండల ఉద్ధతి (హీట్ వేవ్ కండిషన్స్) ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

**ప్రశ్న :** జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కి ఎలాంటి చర్యలు చేపట్టారు.

**జవాబు :** జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకు స్కిల్ డవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్యాభివద్ధి కల్పించుటకు చదువుకున్న నిరుద్యోగ యువతను గుర్తించి వారిని నమోదు చేసుకుని వారికి నైపుణ్యాభివద్ధి శిక్షణ ఇప్పించుటకు జిల్లాలో 7 స్కిలాబ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.